ముప్పన్నెల రెపరెపలు

- జిల్లా వ్యాప్తంగా గణతంత్ర వేడుకలు
- జాతీయ జెండాలు ఆవిష్కరించిన అధికారులు, ప్రజాప్రతినిధులు
- సాంస్కృతిక ప్రదర్శనలతో అలరించిన చిన్నారులు
- వాడవాడలా మార్మోగిన దేశభక్తి గీతాలు

గణతంత్ర వేడుకలు అంబరాన్నంటాయి. ఆదివారం జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో జాతీయ జెండాలు ఆవిష్కరించి వందనం చేశారు. పలుచోట్ల ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. జాతీయ జెండాలు చేతబూని పాఠశాలల విద్యార్థులు ర్యాలీలు నిర్వహించారు. ఊరూవాడ దేశభక్తి గీతాలు, నినాదాలతో మార్మోగాయి. ఈ సందర్భంగా మిఠాయిలు పంచిపెట్టారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

– సిద్దిపేట జిల్లా నెట్‌వర్క్, నమస్తే తెలంగాణ, జనవరి 26

గజ్వేల్‌లో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జెండావిష్కరణ చేస్తున్న ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి


దుబ్బాక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద జాతీయ జెండావిష్కరణలో కొత్త ప్రభాకర్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ వనితాభూంరెడ్డి తదితరులు

హుస్నాబాద్ బీఆర్ఎస్ కార్యాలయంలో ప్రజాప్రతినిధులు, నాయకులు

సిద్దిపేట టౌన్: బహుమతులు అందజేస్తున్న న్యాయమూర్తి సాయి రమాదేవి

గజ్వేల్ కోర్టు ఆవరణలో జెండా ఎగరవేసిన జడ్జి ప్రియాంక

హుస్నాబాద్‌టౌన్: హుస్నాబాద్ గాంధీ చౌరస్తాలో ..

సిద్దిపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో..

సిద్దిపేటలో జెండావందనం చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ మంజులా రాజనర్సు


మద్దూరు(ధూళిమిట్ట): మద్దూరులో జెండా ఎగరవేస్తున్న సంతోష్‌కుమార్

మద్దూరు(ధూళిమిట్ట): ధూళిమిట్టలో జెండా ఎగరవేస్తున్న యాదగిరి

చేర్యాలలో జెండాఆవిష్కరిస్తున్న నాగేశ్వర్‌రావు

మిరుదొడ్డి: తహసీల్దార్ కార్యాలయం వద్ద ..

కుకునూర్‌పల్లి మండలం రాయవరంలో వ్యవసాయ పొలాల వద్ద జెండా ఎగరవేసి గౌరవ వందనం చేస్తున్న రైతులు

తొగుట పీహెచ్‌సీలో జెండాను ఆవిష్కరించిన రాధాకిషన్

మర్కూక్: తహసీల్ కార్యాలయం వద్ద జెండావందనం చేస్తున్న అధికారులు

హుస్నాబాద్: జెండావందనం చేస్తున్న ఆర్డీవో రామ్మూర్తి,అధికారులు


చేర్యాల: కోర్టులో జెండావిష్కరిస్తున్న న్యాయమూర్తి వల్లాల శ్రావణి

కల్యాణం... కమనీయం

శంభూదేవుడి ఆలయంలో ప్రత్యేక పూజలో పాల్గొన్న మాజీ మంత్రి హరీశ్‌రావు

కొండపాక(కుకునూరుపల్లి), జనవరి 26: కొండపాక మండలం దుద్దెడలోని స్వయంభు శంభూదేవుడి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం శివపార్వతుల కల్యాణం వేద పండితులు వైభవంగా నిర్వహించారు. కల్యాణకర్తలుగా బండి కీర్తి–మాదవరెడ్డి, నీలిమ–మహేశ్ దంపతులు వ్యవహరించారు. శివపార్వతుల కల్యాణోత్సవానికి భక్తులు వేలాదిగా తరలివచ్చారు. శంభుదేవుడిని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు, ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డితో కలిసి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయల పాలక మండలి సభ్యులు హరీశ్‌రావుకు స్వాగతం పలికి సన్మానించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్‌పర్సన్ వేలేటి రోజాశర్మ, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి, మాజీ సర్పంచ్ ఆరేపల్లి మహాదేవ్‌గౌడ్, పెద్దంకుల శ్రీనివాస్, నూనె కుమార్‌యాదవ్, స్వయంభూ శంభులింగేశ్వరస్వామి సేవా సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి హరీశ్‌రావుకు ఆహ్వానం

హరీశ్‌రావుకు ఆహ్వాన పత్రిక అందజేస్తున్న పాలకమండలి సభ్యులు

వర్గల్, జనవరి 26: వర్గల్ శ్రీవిద్యాసరస్వతీ మాత ఆలయంలో వచ్చే నెల 3వ తేదీన జరిగే శ్రీపంచమిని (వసంత పంచమి) పురస్కరించుకొని ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి, వర్గల్ మాజీ జడ్పీటీసీ బాలుయాదవ్, ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు ఆదివారం మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావుకు ఆహ్వాన పత్రికను సిద్దిపేటలోని ఆయన నివాసం వద్ద అందజేశారు.

అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే


ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి, బక్కి వెంకటయ్య, చైర్‌పర్సన్ వనితారెడ్డిని సన్మానిస్తున్న గంగపుత్ర సంఘం నాయకులు

దుబ్బాక,జనవరి 26: దుబ్బాక మున్సిపల్ పరిధిలోని లచ్చపేట 10వ వార్డులో ఆదివారం పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు. రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యతో కలిసి ఎమ్మెల్యే పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. వార్డులో రూ.25 లక్షలతో నిర్మించిన గంగపుత్ర సంఘం భవనం, వార్డు కార్యాలయ భవనాలకు ప్రారంభోత్సవం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గన్నే వనితా భూంరెడ్డి, కమిషనర్ రమేశ్‌కుమార్, కౌన్సిలర్ బంగారయ్య, బీఆర్ఎస్ నాయకులు రాజమౌళి, రవీందర్‌రెడ్డి, కిషన్‌రెడ్డి, ప్రసాద్, రవి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీనగర్ కాలనీలో దొంగల రెక్కీ

సీసీ కెమోరాలో రికార్డు అయిన దృశ్యం

చేర్యాల, జనవరి 26: మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డు శ్రీనగర్ కాలనీలో శనివారం రాత్రి నుంచి ఆదివారం వేకువజాము వరకు గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేసేందుకు పలు వీధుల్లో రెక్కీ నిర్వహించారు. ఈ సందర్భంగా దొంగలు చోరీ చేసేందుకు ఓ ఇంట్లో ప్రవేశించిన దృశ్యాలు ఇంటి యజమానులు ఏర్పాటు చేసుకున్న సీసీ కెమెరాలో రికార్డు అయ్యాయి. చోరీ చేసేందుకు కొందరు సంచరిస్తున్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరుతూ ఇంటి యజమాని వార్డు గ్రూపులో పోస్టు చేయడంతో ప్రజలు అప్రమత్తమయ్యారు. కాగా ఈ విషయమై సీఐ ఎల్. శ్రీను మాట్లాడుతూ గుర్తుతెలియని వ్యక్తులు సంచరిస్తున్న విష యం తమ దృష్టికి వచ్చిందని విచారణ చేపట్టామన్నారు.

మహాధర్నాను విజయవంతం చేయాలి

వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న జేఏసీ నాయకులు

మద్దూరు(ధూళిమిట్ట), జనవరి 26: చేర్యాలను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ చేర్యాల జేఏసీ ఆధ్వర్యంలో ఈ నెల 30న చేర్యాల పట్టణంలో నిర్వహించ తలపెట్టిన మహాధర్నాను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ముస్త్యాల బాల్‌నర్సయ్య కోరారు. ఆదివారం మద్దూరు మండల కేంద్రంలో మహాధర్న వాల్‌పోస్టర్లు, కరపత్రాలను జేఏసీ నాయకులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఉమ్మడి మద్దూరు మండల జేఏసీ ఇన్‌చార్జి మలిపెద్ది మల్లేశం, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు బూరుగు సురేశ్‌గౌడ్, తెలుగు యువత రాష్ట్ర నాయకులు ఒగ్గు రాజు, సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆలేటి యాదగిరి, బీఆర్ఎస్ మద్దూరు, ధూళిమిట్ట మండలాల అధ్యక్షులు మేక సంతోష్‌కుమార్, మంద యాదగిరి, బీజేపీ ధూళిమిట్ట మండల అధ్యక్షుడు కోడం యాదగిరి, సీపీఎం మండల కార్యదర్శి ఎండీ షఫీ, నాయకులు నాచగోని వెంకట్‌గౌడ్, చొప్పరి సాగర్, పరశురాములుగౌడ్, బొల్లు చంద్రమౌళి, ఎండీ జిలానీ, తాళ్లపల్లి భిక్షపతి, రాపాక బుచ్చిరెడ్డి, ధరావత్ భిక్షపతినాయక్, కంతారెడ్డి మధుసూదన్‌రెడ్డి, మేక మల్లేశం, మంద సుమన్, కూరెళ్ల భిక్షపతి, సిద్దిఖీ, షకీల్, ఫయాజుద్దీన్ పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి రూ.25వేల విరాళం

ఎంఈవో రమేశ్‌కు రూ.25వేలు అందజేస్తున్న కనకాచారి

కొమురవెల్లి, జనవరి 26: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల అభివృద్ధి కోసం కొమురవెల్లికి చెందిన స్వాములపల్లి కనకాచారి రూ.25వేలను ఆదివారం ఎంఈవో రమేశ్‌కు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాలకు రూ.25వేలు అందజేసిన కనకాచారిని ఎంఈవో రమేశ్‌తో పాటు గ్రామస్తులు, ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

మందకృష్ణకు పద్మశ్రీ రావడం హర్షణీయం

క్షీరాభిషేకం చేస్తున్న ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులు

సిద్దిపేట అర్బన్, జనవరి 26: మూడు దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం చేస్తున్న మంద కృష్ణ మాదిగకు పద్మశ్రీ పురస్కారం లభించడం హర్షించదగ్గ విషయమని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పద్మ పురస్కారాల్లో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పద్మశ్రీ పురస్కారానికి ఎంపిక కావడంపై హర్షం వ్యక్తం చేస్తూ సిద్దిపేట పట్టణంలో ఆదివారం మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పెర్క పరశురామ్ మాదిగ ఆధ్వర్యంలో మందకృష్ణ మాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో నాయకులు బయ్యారం ఇస్తారి, పెర్క పోచమ్య, ఎల్లయ్య, జువ్వన్న ప్రసాద్, శంకర్ పాల్గొన్నారు.

హుస్నాబాద్‌లో...

హుస్నాబాద్‌టౌన్, జనవరి 26: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగకు పద్మ శ్రీ ప్రకటించడం డప్పుకు దక్కిన అరుదైన గౌరవమని ఎమ్మార్పీఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్‌చౌరస్తాలో మంద కృష్ణ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించి, స్వీట్లు పంపిణీ చేశారు. ఎమ్మార్పీఎస్ నాయకులు గాదపాక రవీందర్, ఎనగందుల లక్ష్మీనారాయణ, లింగాల సాయన్న, ముక్కెర సంపత్, బొజ్జ హరీశ్, బత్తుల చంద్రమౌళి, మాట్ల వెంకటస్వామి, సుధాకర్, అశోక్, ఐలేశ్, వినోద్‌కుమార్, సంపత్, బాలు, రాజు, వెంకటేశ్, యాదగిరి పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

గజ్వేల్: గిరిపల్లిలో ప్రొసీడింగ్స్ అందజేస్తున్న అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్

రాయపోల్: రామారంలో లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందజేస్తున్న అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, మండల అధికారులు

దుబ్బాక, జనవరి 26: ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని దుబ్బాక మండల ప్రత్యేకాధికారి తనూజ సూచించారు. ఆదివారం దుబ్బాక మండలం బల్వంతాపూర్‌లో నాలుగు పథకాలు అమలు చే స్తూ.. లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందజేశారు. ఎంపీడీవో భాస్కరాశర్మ, తహసీల్దార్ సంజీవ్‌కుమార్, ఏవో ప్రవీణ్, ఎస్సై గంగరాజు పాల్గొన్నారు.

గజ్వేల్‌లో...

గజ్వేల్, జనవరి 26: అర్హులైన వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేస్తామని అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ అన్నారు. మండలంలోని గిరిపల్లిలో లబ్ధిదారులకు సంక్షేమ పథకాల ప్రొసీడింగ్స్ అందజేశారు. మండల ప్రత్యేకాధికారి సువర్ణ, ఎంపీడీవో ప్రవీణ్, తహసీల్దార్ శ్రవణకుమార్ పాల్గొన్నారు.

ఆయా గ్రామాల్లో...

మద్దూరు(ధూళిమిట్ట), జనవరి 26: సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని చేర్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కామిడి జీవన్‌రెడ్డి అన్నారు. మద్దూరు మండలం ధర్మారం, ధూళిమిట్ట మండలం కూటిగల్ గ్రామాల్లో నాలుగు పథకాలు అమలు చేస్తూ.. లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందజేశారు. ప్రత్యేకాధికారులు రాధిక, శ్రీనివాసరావు, తహసీల్దార్లు రహీం, మధుసూదన్, ఎంపీడీవో రామ్మోహన్, ఏవోలు రామకృష్ణ, అఫ్రోజ్, ఈసీ పరశురాములు పాల్గొన్నారు.

లక్ష్మీనగర్‌లో..

మిరుదొడ్డి, జనవరి 26: మండలంలోని లక్ష్మీనగర్‌లో మండల ప్రత్యేకాధికారి గణేశ్‌రామ్ నాలుగు సంక్షేమ పథకాల ప్రొసీడింగ్స్ లబ్ధిదారులకు అందజేశారు. తహసీల్దార్ హరికృష్ణకుమార్, ఎంపీడీవో గంగుల గణేశ్‌రెడ్డి, ఆయా శాఖల అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు

రామారంలో...

రాయపోల్, జనవరి 26: మండలంలోని రామారంలో నాలుగు సంక్షేమ పథకాల లబ్ధిదారులకు జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ ప్రొసీడింగ్స్ అంజేశారు. కాగా అర్హుల జాబితా చదువుతుండగా గ్రామస్తులు అడ్డుకున్నారు. అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు రాలేదని, అధికారులు ఇష్టారాజ్యంగా రాత్రిపూట సర్వే చేసి తీవ్ర అన్యాయం చేశారని మండిపడ్డారు. చాలామంది అధికారులను నిలదీశారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి బాబునాయక్, తహసీల్దార్ దివ్య, ఎంపీడీవో బాలయ్య, ఎంపీవో శ్రీనివాస్, ఏపీవో రాములు, మండల వ్యవసాయాధికారి నరేశ్ పాల్గొన్నారు.

లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందజేత

కొండపాక(కుకునూరుపల్లి), జనవరి 26: మండలంలోని దమ్మక్కపల్లిలో డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి నాలుగు పథకాల ప్రొసీడింగ్స్‌ను లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ దిలీప్‌నాయక్, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మాటిండ్లలో..

నారాయణరావుపేట, జనవరి 26: మండలంలోని మాటిండ్లలో నాలుగు పథకాలపై అధికారులు గ్రామ సభ ఏర్పాటు చేసి అర్హులైన లబ్ధిదారుల పేర్లు ప్రకటించగా కొంతమంది ఆందోళన చేశారు. అనంతరం అర్హులైన లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందజేశారు. డీఈవో శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీడీవో శ్రీరాములు, తహసీల్దార్ హైమద్‌ఖాన్, ఎంపీవో శ్రీనివాస్, ఏవో పరశురాంరెడ్డి పాల్గొన్నారు.

ఎల్లుపల్లిలో ..

సిద్దిపేట అర్బన్, జనవరి 26 : మండలంలోని ఎల్లుపల్లిలో గ్రామసభ నిర్వహించారు. నాలుగు పథకాలపై లబ్ధిదారుల వివరాలు తెలియజేసే సందర్భంలో గామస్తులు అభ్యంతరం వ్యక్తం చేశారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాలు అందజేయాలని డిమాండ్ చేశారు.

కొండపాక: లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందజేస్తున్న డీసీసీబీ చైర్మన్ దేవేందర్‌రెడ్డి

దుబ్బాక: బల్వంతాపూర్‌లో మంజూరు పత్రం అందజేస్తున్న అధికారులు

ధూళిమిట్ట: కూటిగల్‌లో మంజూరు పత్రం అందజేస్తున్న అధికారులు

మద్దూరు: ధర్మారంలో మంజూరు పత్రం అందజేస్తున్న వైస్ చైర్మన్ జీవన్‌రెడ్డి

పుల్లూరు బండ జాతర పోస్టర్ ఆవిష్కరణ

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే హరీశ్‌రావు

సిద్దిపేట కమాన్, జనవరి 26 : ఈ నెల 28 నుంచి జరిగే పుల్లూరు బండ జాతరకు అన్ని సౌకర్యాలు కల్పించాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు కోరారు. పుల్లూరు బండ జాతర పోస్టర్‌ను క్యాంపు కార్యాలయంలో దేవాలయ అర్చకులు కలకుంట్ల రంగాచార్యులు, వెంకటనర్సింహాచార్యులు, కృష్ణమాచారి, రామకృష్ణచార్యులు, సుడా మాజీ చైర్మన్ రవీందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ నరేశ్, ఎంపీటీసీ లతావెంకట్‌తో కలిసి ఆవిష్కరించారు.

ఉర్సుకు ఆహ్వానం

సిద్దిపేట పట్టణంలోని ముర్షద్‌గడ్డలోని దర్గాలో ఈ నెల 29 నుంచి 31 వరకు జరిగే ఉర్సుకు రావాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావుకు ఉర్సు ఉత్సవ నిర్వాహకులు ఆహ్వానపత్రిక అందజేశారు. 68వ రాష్ట్ర స్థాయి బాలికల క్రికెట్ పోటీలకు ఎంపికైన సిద్దిపేట క్రీడాకారిణి ప్రియాంషిని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు క్యాంపు కార్యాలయంలో అభినందించారు.

మోసం చేస్తున్న కాంగ్రెస్

అధికారికి వినతిపత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

చిన్నకోడూరు, జనవరి 26: ప్రజాపాలన పేరుతో కాంగ్రెస్ ప్రజలను మోసం చేస్తున్నదని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కాముని శ్రీనివాస్, కోఆపరేటివ్ సొసైటీ చైర్మన్ కనకరాజు, జంగిటి శ్రీనివాసు అన్నారు. ఆదివారం మండలంలోని మెట్‌పల్లిలో నిర్వహించిన గ్రామసభలో అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని కోరుతూ అధికారులకు వినతి పత్రం అందజేశారు. బీఆర్ఎస్ యువజన విభాగం మండల అధ్యక్షుడు వేణు, గ్రామ మాజీ సర్పంచ్,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులకు సోర్ట్స్ డ్రెస్సులు, బహుమతులు అందజేత

విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్సులు, బహుమతులు అందజేస్తున్న జల్లి రమేశ్

చేర్యాల, జనవరి 26: కడవేర్గు ఉన్నత పాఠశాలకు చెందిన 130 మంది విద్యార్థులకు ఆదివారం అదే గ్రామానికి చెందిన జల్లి నాగయ్య జ్ఞాపకార్థం ఆయన సతీమణి చంద్రకళ, కుమారుడు రమేశ్ స్పోర్ట్స్, టీ షర్ట్స్ అందించారు. గణతంత్ర వేడుకలో నిర్వహించిన ఆటల పోటీలో విజేతలకు బహుమతులు, టెన్త్ విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ అందించారు. అనంతరం హెచ్ఎం చంద్రశేఖర్‌రావు, ఉపాధ్యాయుడు రమేశ్‌తో పాటు ఆయన తల్లిని సన్మానించారు.

మహిళ లు వ్యాపారాల్లో రాణించాలి

క్యాంటీన్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి

గజ్వేల్, జనవరి 26: మహిళలు వ్యాపారాల్లోకి వచ్చి రాణించాలని, అందుకు ఆసిక్తి కలిగిన రంగాన్ని ఎంచుకొని ముందుకు సాగాలని ఎమ్మెల్సీ యాదవరెడ్డి అన్నారు. ఆదివారం గజ్వేల్ మున్సిపల్ కార్యాలయం ఎదుట స్త్రీశక్తి క్యాంటీన్‌ను ఆయన ప్రారంభించారు. మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, ఏఎంసీ చైర్మన్ నరేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ జకీయొద్దీన్, కమిషనర్ నర్సయ్య పాల్గొన్నారు.

PUBLIC NOTICE

The public in general are here by informed that Sri. Gampala Raghunandan Reddy Son of Malla Reddy, Resident of Rebarthy (V), presently residing at Siddipet has approached my client bank i.e., Telangana Grameena Bank, for sanction and release of loan and offered his property of plot No. 175 area 200-00 Sq. Ya. situated in Sy. No. 1294 at Siddipet and the same is bounded by East: 24 Feets Road, West: Plot No. 167, North: 174 and South: 24 Feets Road, having acquired the same vide Registered Sale Deed bearing D.No. 15516 of 2021 before the SRO, Siddipet and further informed that the Original Link Document bearing No. **7610/2017** of SRO Siddipet (Urban) pertaining to above property was lost and submitted police Certificate issued by S.H.O. Kukunoorpally. Hence, the general public are informed to submit objections if any with in (7) days of this publication to me, for mortgaging the above property in favour of my client bank. If no objections are received with in (7) days, my client- bank proceed further. There after no objections will be considered.

Sd/- **K. SAI NARAYANA,**
Advocate
H.No. 4-3-8, Patelpura Street,
SIDDIPET.
Cell: 9848319114